## క్లుప్తంగా

### జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక



రాజేష్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఏటూరునాగారం: జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు గురుకులం విద్యార్థి ఎంపికైనట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ అంకయ్య తెలిపారు. బుధవారం ములుగు మండలం మల్లంపల్లిలో ఉన్న ఏటూరునాగారం పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ఎంపికైనట్లు వెల్లడించారు. ఈనెల 25 నుంచి 27 వరకు హైదరాబాద్ షేక్‌పేటలో జరిగిన సబ్ జూనియర్ బాయ్స్ స్టేట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించి జాతీయ స్థాయి సబ్ జూనియర్‌కు ఎంపికయ్యారు. ఆగస్టు 7 నుంచి 13 వరకుబ ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో జరుగనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీడీ ఆర్ శ్రీధర్, పీఈటీ ప్రశాంత్, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్న, రహీంపాషా, శోభన్‌బాబు పాల్గొన్నారు.

### పవర్ లిఫ్టర్‌కు ఆర్థికసాయం



వాజేడు : మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన మోడెం వంశీ నార్త్ అమెరికాలో జరిగే పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. త్వరలోనే అతను అక్కడికి వెళ్లడానికి పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ రూ.5000 తన వంతు సహాయంగా బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో అందించారు. అలాగే చెరుకూరుకు చెందిన పురుగు మందుల షాపు యజమాని సంతోష్ కొంత ఆర్థికసాయం అందజేశారు.

### సీఐని కలిసిన బీజేపీ నేతలు



వెంకటాపురం(కె) : స్థానిక సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సీఐ ముత్యం రమేశ్‌ను బుధవారం బీజేపీ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయననను శాలువా కప్పి సన్మానించారు. సన్మానించిన వారిలో నాయకులు రామెళ్ల శేఖర్, బొల్లే సునీల్, ఉప్పల కృష్ణమూర్తి, శ్రీకిషన్, నవీన్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

### ఆలయంలో పాము కలకలం



ఆలయంలో పట్టుకున్న పాము

వెంకటాపురం(కె) : మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో పాము కలకలం లేపిన సంఘటన బుధవార చోటు చేసుకుంది. ఆలయ అర్చకులు ఆనంద్ చారి కథనం ప్రకారం. బుధవారం ఉదయం ఆలయంలో పూజలు నిర్వహించేందుకు ఆలయ గర్భగుడి తలుపులు తెరిచే సమయంలో లోపల పాము కనిపించిందని తెలిపారు. ఈ విషయాన్ని ఆలయానికి వచ్చిన భక్తులకు తెలియ చేశాడు. వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వటంతో వారు స్నేక్ క్యాచర్ సర్వేశ్వరావును పిలిపించి పామును పట్టుకుని సమీప అటవీ ప్రాంతంలో వదిపెట్టారు.

### వింత వ్యాధితో మూగజీవి మృతి

కన్నాయిగూడెం: మండలంలోని బుట్టాయిగూడెంలో జాడి రాంబాబు అనే రైతుకు చెందిన ఆవు దూడ వింత వ్యాధితో మృతి చెందింది. రైతు కథనం ప్రకారం తనకున్న ఆవు దూడ మేసుకుంటూ హఠాత్తుగా మృతి చెందింది. మూగ జీవాలకు టీకాలు వేస్తే ఇలాంటి వ్యాధులు రావని తెలిపాడు. వైద్యులు మండలంలో లేక పోవడంతోనే మూగా జీవుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. వెంటనే మండలానికి డాక్టర్‌ను నియమించి మూగ జీవాల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

### ఆశ్రమ పాఠశాల తనిఖీ

కాళేశ్వరం : మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ప్రత్యేకాధికారి, ఎంపీఓ ప్రసాద్ తనిఖీ చేశారు. బుధవారం ఆయన పాఠశాలలో భోజన తయారీని, వంటశాలలను, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీ లించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో వేర్వేరుగా మాట్లాడారు. స్టాక్ రిజిస్టర్లు, తరగతి గదులను తనిఖీ చేశారు. ఆయన వెంట హెచ్‌ఎం బాలకృష్ణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

# లోలెవల్ వంతెనలతో హైరిస్క్

- వర్షాకాలం వచ్చిందంటే ప్రయాణికులకు తప్పని తిప్పలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



బుట్టాయిగూడెం, సర్వాయి మధ్యలో ఉన్న లోలెవల్ వంతెనపై ప్రవహిస్తున్న వరద నీరు (ఫైల్)

కన్నాయిగూడెం : మండంలోని ప్రధాన రహదారిపై నిర్మించిన లోలెవల్ వంతెనలతో వర్షాకాలం ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. వర్షాకాలంలో వర్షాలు సంవృద్ధిగా కురిస్తే వాగులు పొంగి పొర్లుతాయి. చెరువులు మత్తడి దుంకుతాయా.. పంటలు బాగా పండుతాయి ఎలాంటి ఢోకా లేదు అనుకుంటారు అన్నదాతలు. కానీ మండలంలోని లోలెవల్ వంతెనలపై ప్రయాణం చేసే ప్రయాణికులతో పాటు మండలంలోని కొన్ని ప్రాంతాల్లో నివసించే ప్రజలకు మాత్రం భారీ వర్షాలు పడుతున్నాయంటే వెన్నులో వణుకు పుడుతుంది. గతంలో భారీవర్షాలు కురిసినప్పుడు చాలా మంది ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. చాలాసార్లు ప్రయాణా లను విరమించుకొని వెనుతిరిగిన సంఘటనలు ఉన్నాయి. అధికారులు చొరవ తీసుకొని ఎలాంటి ప్రాణనష్టం జరగక ముందే అక్కడ హైలెవల్ వంతెనలు నిర్మిస్తే మండల ప్రజలకు మేలు జరుగుతుంది.

**లోలెవల్ వంతెనలతో ఇక్కట్లు..**

మండలంలోని ఏటూరునాగారం–తుపాకులగూడెం ప్రధాన రహదారిపై కంతనపల్లి పంచాయతీ పరిధిలో దొంగలగుట్ట వాగుపై లోలెవల్ వంతెన, దానికి సమీపంలో మరో వాగుపై మరో వంతెన ఈ రెండు వంతెనలపై నుంచి మండల ప్రజలతో పాటు పలిమెల, మహాదేవ్‌పూర్, తదితర ప్రాంతాల నుంచి చాలా మంది ప్రయాణికులు ఏ టూరునాగారం, వరంగల్, హైదారాబాద్ , ఇతర ప్రాంతాలకు రోజుకు వందలకొద్ది వాహనాల ద్వా రా రాకపోకలు సాగిస్తుంటారు. వర్షాకాలంలో వంతెనల వద్ద ప్రయాణికులు అరచేతిలో ప్రాణం పెట్టుకొని దాటాల్సిన దుస్థితి నెకకొంది. ఎంత ఎమర్జెన్సీ అయినా ప్రయాణం విరమించుకోవాల్సిందే.



కంతనపల్లి దొంగలగుట్ట వద్ద రోప్ సాయంతో ప్రయాణికులను దాటిస్తున్న సహాయక బృందం (ఫైల్)

- బుట్టాయిగూడెం- సర్వాయిని కలుపుతూ మరో లోలెవల్ వంతెన ఉంటుంది. ఇది వర్షాలు పడితే వంతెనపై వరదలు ప్రవహించడంతో సర్వాయికి మండలానికి బాహ్య సంబంధాలు పూర్తిగా నిలిచిపోతుంటాయి.
- లక్ష్మీపురం దేవాదులను కలుపుతూ మరో వంతెన ఉంటుంది. ఇది ప్రవహిస్తే దేవాదులకు మండలానికి సంబంధాలు తెగిపోతాయి.
- మూడు రోజుల క్రితం దొంగలగుట్ట వాగువద్ద వరదలు రావడంతో ప్రయాణికులను రోప్ సాయంతో ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం దాటించింది.

**హైలెవల్ వంతెన నిర్మించాలి**

మండలంలోని భారీగా వరదలు వచ్చే ప్రాంతాల్లో అధికారులు హైలెవల్ వంతెనలు నిర్మిస్తే ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం లేకుండా ప్రయాణం సాఫీగా సాగుతుంది. లేదంటే తప్పని పరిస్థితి ఏర్పడితే వరదల నుంచి ప్రయాణికులు దాటితే ప్రమాదాలకు గురవుతారు.

**ప్రమాదం జరగకుండా చూడాలి**



మండలంలో వర్షాకాలం వచ్చిందంటే లోలెవల్ వంతెనల వద్ద ప్రయాణం చేయాలంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని దాటాల్సిన పరిస్థితి. అక్కడ హైలెవల్ వంతెనలు నిర్మించాలి. లేకుంటే వర్షాకాలం వరదల వలన ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది

– బొమ్మరాజు రవీందర్, కన్నాయిగూడెం

# విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

- ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు రవితేజ



ఏటూరునాగారం: మాట్లాడుతున్న రవితేజ

ఏటూరునాగారం: దూరప్రాంతాల నుంచి ఏటూరునాగారంలోని కళాశాలలకు వస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు జాగటి రవితేజ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో సందర్శించారు. దూరప్రాంతాల నుంచి వస్తున్న విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం రవితేజ మాట్లాడుతూ తుపాకులగూడెం, వాజేడు, వెంకటాపురం(కె), మంగపేట, తాడ్వాయి మండలాల నుంచి సమయానికి బస్సుసౌకర్యం లేకపోవడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల విద్యార్థులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి దూరప్రాంత విద్యార్థులకు మండల కేంద్రంలో హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని రవితేజ డిమాండ్ చేశారు.



ములుగు రూరల్ : ధర్నా చేస్తున్న సీపీఎం నేతలు

**బస్సు సర్వీస్‌లు నడపాలని ధర్నా**

ములుగు రూరల్: గతంలో నడిపిన విధంగానే అంకన్నగూడేనికి బస్సు సర్వీస్‌లు నడపాలని కోరుతూ బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో సర్వాపూర్ అంబేడ్కర్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు రవి గౌడ్ మాట్లాడుతూ మండలంలోని ఏజెన్సీ గ్రామాలకు నిరంతరం అందుబాటులో ఉండే అంకన్నగూడెం బస్సు సర్వీస్‌ను పరకాల డిపోకు మార్చారని అన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నా రు. అధికారులు స్పందించి ఉదయం 9 గంటలకు హన్మకొండకు వెళ్లేలా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ముసలయ్య, వెంకటేశ్వర్లు, సాంబయ్య, రమేష్, రామన్న, పూల్‌సింగ్ ఇందిరా తదితరులు ఉన్నారు.


### చట్టాలపై అవగాహన ఉండాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మహేందర్

ములుగు రూరల్ : ప్రతీ ఒక్కరూ చట్టాలపై అవగాహన ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ శిక్షణ కేంద్రంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, పోక్సో చట్టాల, మోటార్ వెహికిల్ యాక్ట్ చట్టాల గురించి వారు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సి బానోత్ స్వామి దాస్, టాస్క్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మురళి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి సాగుపై దృష్టి సారించండి



వాజేడు : గ్రామసభలో మాట్లాడుతున్న వెలుగు రేఖ గ్రామీణాభివృద్ధి సంస్థ సీఈఓ రజిత

- వెలుగురేఖ గ్రామీణాభివృద్ధి సంస్థ సీఈఓ రజిత

వాజేడు : రైతులు ప్రకృతి సాగుపై దృష్టి సారించి పనులను సాగు చేయాలని వెలుగు రేఖ గ్రామీణాభివృద్ధి సంస్థ సీఈఓ రజిత అన్నారు. మండలంలోని అరుణాచలపురం గ్రామంలో బుధవారం వెలుగు రేఖ గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయ శాఖ సహకారంతో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో ఖర్చు తగ్గడంతో పాటు లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. క్రిమిసంహారక మందులను వాడటం తగ్గించి ముందు తరాల వారికి ఆరోగ్య కరమైన జీవితం అందించవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయం మూలంగా పోషక విలువలు పెరుగుతాయన్నారు. ఏఓ ముంజ మహేష్, ఏఈఓ సయ్యద్ జాఫర్, ట్రైనర్ సాంబయ్య, పాల్గొన్నారు.

**ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి**

వెంకటాపురం(కె) : ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి నవీన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మల్లాపురం గ్రామంలో వెలుగు రేఖ ఎన్‌జీఓ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఓ హాజరై మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందు వాడకం అధికంగా వాడకంగా వాడటం వల్ల భూమి భూ సారం కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. కార్యక్రమంలో వెలుగు రేఖ ఎన్‌జీఓ సీఈఓ రజిత, ట్రైనర్ సాంబయ్య, ఏఈఓ శయమ్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ నవీన్

### ఆర్థిక సాయం

మంగపేట : మండలంలోని నిమ్మగూడెం పంచాయతీ పరిధిలోని చింతకుంటకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు మద్దెల ప్రవీణ్ తల్లి లక్ష్మి ఇటీవల మృతి చెందగా మంత్రి సీతక్క, డీసీసీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల నాయకులు బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజ సూర్య చొరవతో దశదినకర్మ ఖర్చులకు రూ.30 వేల నగదు అందచేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నాగేంద్రబాబు, జిల్లా, మండల నాయకులు బాలకృష్ణ, యానయ్య, కొమరం బాలయ్య, సారయ్య తదితరులు ఉన్నారు.



నగదు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

# పొగాకు రహిత సమాజాన్ని సృష్టించాలి

- మంగపేట ఎంఈఓ పొదెం మేనక



మంగపేట : ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మంగపేట: పొగాకు రహిత సమాజాన్ని సృష్టించడానికి ప్రతీ ఒక్కరు సహకరించాలని ఎంఈఓ పొదెం మేనక అన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో టొబాకో ఫ్రీ స్కూల్ చాలెంజ్ ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకును వివిధ రకాలుగా వాడటం వలన కలిగే దుష్పరిణామాలపై అవగాహన పెంపొందించేందుకు విద్యార్థులతో నినాదాలు చేస్తు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. సిగరెట్లు, బీడీలు, తంబాకు, గుట్కాలు, వాడటం వలన క్యాన్సర్ అవకాశం ఉందని అవగాహన కల్పించేందుకు విద్యార్థులు వీధి నాటకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వాజేడు : ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

**పొగాకుతో అనారోగ్యం**

వాజేడు : పొగాకు ఉత్పత్తులను వినియోగించడం వల్ల అనారోగ్యానికి గురి కావాల్సి వస్తుందని గుమ్మడిదొడ్డి ఎంపీయూపీఎస్ హెచ్‌ఎం గిరిప్రసాద్ అన్నారు. మండలంలోని గుమ్మడిదొడ్డి గ్రామంలో బుధవారం పొగాకు నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుతో కలిసి ర్యాలీ నిర్వహించడంతో పాటు నుక్కట్ నాటకం ప్రదర్శించారు. గిరిప్రసాద్ మాట్లాడుతూ పొగాకు మూలంగా ఆర్థిక, అనారోగ్యానికి గురి కావాల్సి వస్తుందన్నారు. ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల రవాణా నేరం

ములుగు రూరల్ : మత్తు పదార్థాల రవాణా, అమ్మకాలు చట్టరీత్యా నేరమని స్థానిక ఎస్సై వెంకటేశ్వర రావు అన్నారు. బుధవారం మల్లంపల్లిలో డాగ్ స్క్వాడ్ టీంతో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత వస్తువుల అమ్మకాలు చేపట్టినా, రవాణా చేసినా వారి సమాచారం పోలీసులకు అందించాలని అన్నారు. మల్లంపల్లిలో వాహనాలు, కిరాణా షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. డాగ్ స్క్వాడ్‌తో పాటు మొబైల్ డివైస్‌ను వినియోగించి తనిఖీలు చేపట్టారు. అనుమానితులను విచారణ చేపట్టారు. కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



డాగ్ స్క్వాడ్ తనిఖీలు చేస్తున్న పోలీసులు

# ముమ్మరంగా వాహనాల తనిఖీ



మంగపేట: వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్సై కృష్ణ ప్రసాద్

వాజేడు : మండల పరిధిలోని టేకులగూడెం వద్ద తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ జాతీయ రహదారిపై పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం వాహన తనిఖీలు చేపట్టారు. ప్రతీ వాహనాన్ని సోదాలు చేయడంతో పాటు అందులో తరలిస్తున్న వస్తువులపై ప్రత్యేక నిఘాను ఉంచారు. సోమవారం నుంచి ఆగస్టు 3 వరకు మావోయిస్టుల వారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూస్తున్నారు. వాహనాల్లో ప్రయాణిస్తున్న వారి వివరాలను సేకరించడంతో పాటు వారి చిరునామాలను తీసుకుంటున్నారు.



గోవిందరావుపేట : వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

గోవిందరావు పేట: మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు బుధవారం పస్రా ఎస్సై కమలాకర్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. మండంలోని ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి జిల్లాలోకి వచ్చే వాహనాను తనిఖీ చేశారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా తారస పడితే వారి వద్ద పూర్తి స్థాయి సమాచారాన్ని తీసుకుని పంపిస్తున్నారు. వా రోత్సవాల నేపథ్యంలో మావోయిస్టులు ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడకుండా సరిహద్దుల్లో పోలీసులు అప్రమత్తంగా ఉండాని ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు ముమ్మరంగా తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.

# ఇసుక క్వారీ నిర్వహణకు గ్రామసభలో ఆమోదం

మంగపేట : మండలంలోని చుంచుపల్లిలో 10వ నంబర్ ఇసుక క్వారీ నిర్వాహణను చెంచులక్ష్మి ఎస్టీ ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు కో ఆపరేటివ్ సొసైటీ కొనసాగించేందుకు పెసా గ్రామసభలో 180 మంది సొసైటీ సభ్యులు బుధవారం ఆమోదం తెలిపారు. కలెక్టర్, ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ ఆదేశాల మేరకు గ్రామంలో చెంచులక్ష్మి, నర్సింహాస్వామి, చెంచులక్ష్మి ఎస్టీ ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు కో ఆపరేటివ్ సొసైటీలు రెండు ఉండటంతో గ్రామంలో 10వ నంబర్ ఇసుక క్వారీ నిర్వాహణను కొనసాగించేందుకు అర్హత కలిగిన రిజిస్టర్ లేబర్ సొసైటీని గుర్తించేందుకు పంచాయతీ కార్యదర్శి మోడెం రాజేష్ అధ్యక్షతన బుధవారం పెసా గ్రామ సభ నిర్వహించారు. జిల్లా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ పర్యవేక్షణలో నిర్వహించిన గ్రామసభకు 620 మంది సొసైటీ సభ్యులు ఉండగా 285 మంది హాజరయ్యారు. నర్సింహాస్వామి సొసైటీకి 125 మంది, చెంచులక్ష్మి సొసైటీకి 180 మంది పెసా నిబంధనల ప్రకారంగా చేతులెత్తి మద్దతు తెలిపారు. గ్రామసభలో చెంచులక్ష్మి సొసైటీకి 55 మంది అదనంగా మద్దతు తెలుపడంతో క్వారీ నిర్వహణ బాధ్యతలను చెంచులక్ష్మి సొసైటీ చేపట్టేందుకు గ్రామసభ ఆమోద నివేదికను ఉన్నతాధికారులకు అందచేస్తామని ప్రభాకర్ వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్, ఎంపీ పాదిళ్ళ శ్రీనివాస్, పంచాయతీ స్పెషలాఫీసర్ యాకన్న, పెసా మొబిలైజర్ పూనెం రఘురామ్, కార్యదర్శి కోరం అబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న పెసా జిల్లా కో ఆర్డినేటర్ ప్రభాకర్

**గ్రామసభ తీరుపై సభ్యుల ఆగ్రహం**

మూడేళ్లుగా ఇసుక క్వారీల ఏర్పాటుకు గ్రామసభలు నిర్వహించే అధికారులు క్వారీల నిర్వహణ ద్వారా వచ్చిన ఆదాయాన్ని సభ్యులకు చెల్లించకపోవడంపై ఎందుకు స్పందించడం లేదని పలువురు మహిళా సభుత్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడేళ్ల నుంచి గ్రామంలో ఇసుక క్వారీల ద్వారా కోట్లాది రూపాయల ఇసుకను తరలించారని దీంతో తమకు లక్షల్లో రావల్సిన ఆదాయంలో ఇప్పటి వరకు తమకు ఒక్క రూపాయి కూడా అందలేదని, దీనికి కారకులు ఎవరని ప్రశ్నించారు. గిరిజనుల పేరుతో గిరిజనేతర కాంట్రాక్టర్లు క్వారీలను నిర్వహిస్తు కోట్లు దోచుకుంటున్నారని క్వారీల అనుమతుల కోసం గ్రామసభలు నిర్వహిస్తు గిరిజనుల మధ్య గొడవలు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్న సొసైటీలను రద్దు చేసి మహిళలకు క్వారీల నిర్వాహణ అప్పగించాలని డిమాండ్ చేశారు.

### పలు గ్రామాల్లో మద్యం షాపుల ఏర్పాటుకు..

మంగపేట: మండలంలోని పలు గ్రామాల్లో మద్యం షాపుల ఏర్పాటు కోసం బుధవారం నిర్వహించి పెసా గ్రామసభల్లో ఆయా గ్రామాల గిరిజనులు ఆమోదం తెలిపారు. 2025–2027 సంవత్సరాల కాలపరిమితి వరకు రాజుపేట, చుంచుపల్లిలో మద్యం షాపుల ఏర్పాటుపై ఆయా గ్రామాల గిరిజనుల అభిప్రాయ సేకరణ కోసం కలెక్టర్ ఆదేశాల మేరకు ఏటూరునాగారం ఐటీడీఏ పెసా జిల్లా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ ఆధ్వర్యంలో చుంచుపల్లిలో పెసా గ్రామ సభలను నిర్వహించారు. చుంచుపల్లిలో పెసా గ్రామ సభకు 285 మంది గిరిజన ఓటర్లు హాజరై మద్యం షాపు ఏర్పాటుకు చేతులెత్తి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. రాజుపేటలో పంచాయతీ పరిధిలోని కొత్తూరు కాలనీలో కార్యదర్శి విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించిన పెసా గ్రామసభకు 160 మంది ఓటర్లకు 52 మంది హాజరైన గిరిజన ఓటర్లు మద్యం షాపు ఏర్పాటుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో చుంచుపల్లి పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ యాకన్న, పెసా మొబిలైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



చేతులెత్తి ఆమోదం తెలుపుతున్న ఓటర్లు

### పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

వెంకటాపురం(కె) : పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని వైద్యాధికారిణి జ్యోతి అన్నారు. బుధవారం మండలంలోని దానవా యిపేటలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం గ్రామస్తులకు సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఇంటింటి ఫీవర్ సర్వే చేపట్టారు. కార్యక్రమంలో వైద్యాధికారులు భాస్కర్, ఆశీష్, డీపీఎంఓ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారిణి జ్యోతి